తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్


సోమవారం

08, జూన్, 2026



## మెదక్ సర్కిల్ పరిధిలో


# బెల్ట్ షాపులకు మద్దతిస్తున్న అధికారి ఎవరూ..?





**- నెలకు లక్షలాది రూపాయలు దండుకుంటున్నా వైనం**






**మెదక్, జూన్ 7 (జనంసాక్షి):** మెదక్ అబ్కారీ సర్కిల్ పరిధిలోని మెదక్ రూరల్, హవేలి ఘనపూర్, పాపన్నపేట, కొల్చారం మండలాల వ్యాప్తంగా ఢిల్లీ నుంచి గల్లీ దాకా అన్న విధంగా అక్రమ బెల్ట్ షాపులకు మద్దతిస్తున్న అబ్కారీ శాఖ సిఐ నాగేశ్వరరావు వివరాల్లోకి వెళితే పెద్ద గ్రామాలు మొదలుకొని చిన్న గ్రామాలు వరకు ఒక్కొక్క గ్రామంలో మూడు నుంచి ఐదు వరకు బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయి ఇది ఇలా ఉండగా మధిర గ్రామాల్లో రెండు చొప్పున గిరిజన తండాలలో సైతం రెండు నుంచి నాలుగు వరకు అక్రమ బెల్ట్ షాపుల ఇష్టారీతిగా నడుస్తున్న వైనం నెలకొంది ఈ అక్రమ మద్యం షాపుల్లో ఉదయం 5 గంటల నుండి రాత్రి ఒంటిగంట వరకు మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు కొనసాగుతుండడం విశేషం అయినప్పటికీ అబ్కారీ శాఖకు చెందిన ఎస్ఐల పర్యవేక్షణ లేకపోవడం ఆయా గ్రామాల్లో తనిఖీలు చేపట్టక పోవడానికి వారికి అందుతున్న నెలనెలా లేదా మూడు నెలలకు ఒకసారి అందుతున్న ముడుపులేనా? ఇటీవల ఒక మండలంలోని ఒక గ్రామంలో వైన్స్ ఉన్నా కూడా అక్రమ బెల్ట్ షాపు వద్దకు వెళ్లి మీడియా ప్రతినిధి ప్రశ్నించగా సదరు అబ్కారీ శాఖకు మామూలు ఇస్తున్నట్లుగా మహిళా వ్యాపారురాలు ముఖాముఖిగా ముడుపులు ఇస్తున్నట్టుగా బహటంగా తెలపడం అప్కారి శాఖ అవినీతికి నిదర్శనం ఇది ఇలా ఉండగా రాత్రి 10 గంటల సమయంలో ప్రభుత్వ నిబంధనల మేరకు మద్యం షాపులు మూసి వేయడం జరుగుతుంది. 10 గంటల తరువాత వచ్చిన మద్యం ప్రియులు వైన్ షాపులు మూసి ఉండడంతో బెల్టు షాపులను ఆశ్రయించి ఒక బీరు బాటిల్ పైన దాదాపు 30 రూపాయల నుండి 50 రూపాయల, ఒక క్వాటర్ బాటిల్ పై 50 రూపాలు అదనంగా చెల్లించి కొనుగోలు చేస్తూ విందులు వినోదాలతో మద్యం సేవిస్తూ తెల్లవారి వరకు అనగా 12 నుంచి రెండు గంటల సమయంలో మద్యం అధిక ధరలకు తీసుకొని మద్యం మత్తులో ఇంటికి వెళ్లాలని ఆత్రుతతో ప్రధాన రహదారుల పైకి వచ్చి అతివేగంగా బైకులు కార్లు నడపడంతో ఎదురుగా వస్తున్న బైకులు కార్లకు ఢీ కొట్టి వారి ప్రాణాలనే కాకుండా మద్యం సేవించకుండా వెళుతున్న వారి ప్రాణాలు సైతం హరి అంటున్నాయి ఇటువంటి సందర్భాలు జిల్లావ్యాప్తంగా ఎన్నో జరిగినాయి వారి కుటుంబాలు అధోగతి పాలవుతున్నాయి ఇదంతటికి కారణం అక్రమ బెల్ట్ షాపుల నిర్వాకం అనేది క్లుప్తంగా తెలుస్తుంది ఇంత జరుగుతున్నా చోద్యం చూస్తున్న ఎస్ఐలపై సీఐపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిన అవసరం సూపరిండెంట్ కు ఎంతైనా ఉంది.

## జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- సత్వర న్యాయ పరిష్కారానికి లోక్ అదాలత్ ఉత్తమ వేదిక**

**- ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**

**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, జూన్ 7 (జనంసాక్షి):** ప్రజలకు తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో న్యాయం అందించేందుకు నిర్వహించబడుతున్న జాతీయ లోక్ అదాలత్ ను మెదక్ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో వివిధ రకాల పెండింగ్ కేసులు, ట్రాఫిక్ చలానాలు, రాజీకి అవకాశం ఉన్న క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, సివిల్ వివాదాలు తదితర అంశాలను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కారమైతే దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియ నుంచి ఉపశమనం లభించడంతో పాటు సమయం, ధనం ఆదా అవుతాయని పేర్కొన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న వివాదాలను సామరస్యపూర్వకంగా ముగించేందుకు ఇది మంచి అవకాశమని తెలిపారు.

ప్రజలు తమ కేసులకు సంబంధించిన వివరాలను సంబంధిత కోర్టులు, న్యాయవాదులు లేదా పోలీసు అధికారులను సంప్రదించి లోక్ అదాలత్‌లో పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా




లోని అన్ని వర్గాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని పరస్పర అవగాహనతో తమ వివాదాలను ముగించుకోవాలని ఎస్పీ కోరారు.

## స్పీడ్‌అప్‌గా ధాన్యం కొనుగోలు

**- జిల్లావ్యాప్తంగా 260 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేత**

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, జూన్ 7 (జనంసాక్షి):** జిల్లా వ్యాప్తంగా 81,266 మంది రైతుల నుంచి 3,75,471,120 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, 62,363 మంది రైతులకు 664,67 కోట్ల రూపాయలు చెల్లింపులు పూర్తి.

జిల్లాలో ధాన్యం కొనుగోలు స్పీడ్ అప్ గా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా 81,266 మంది రైతుల నుంచి 3,75,471,120 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 62,363 మంది రైతులకు 664,67 కోట్ల రూపాయలు చెల్లింపులు పూర్తి చేశామని, జిల్లావ్యాప్తంగా 260 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేసినట్లు తెలిపారు. ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్య పడొద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని ఆదివారము ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆర్యవైశ్య మహాసభ అసోసియేట్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా తడక లింగమూర్తి

**- చేర్యాల పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సన్మానం**





**చేర్యాల, జూన్07 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అసోసియేట్ కార్యవర్గ సభ్యులుగా తడక లింగమూర్తి గుప్తా నియమితులయ్యారు. వారి ఎన్నిక పట్ల చేర్యాల పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో స్థానిక వైశ్యభవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తడక లింగమూర్తి మాట్లా డుతూ.. ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యల సాధన కోసం తన వంతు కృషి చేస్తూ సంఘం నియమ నిబంధనలకు కట్టుబడి పనిచేస్తానని అన్నారు. తమకు సహకరించిన రాష్ట్ర సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వంగపల్లి వెంకటేశం, మంచాల ఆంజనేయులు, పట్టణ ప్రదాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, కోశాధికారి తెరాల శ్రీని వాస్, ఉపాధ్యక్షులు అయిత రవీందర్, పీఆర్ఓ శేరి బాలనారాయణ, మహిళా విభాగం అధ్యక్షురాలు తోట పద్మ , ఆవోపా అధ్యక్షులు గందె నర్సింహులు, సెక్రెటరీ తోట పరమేశ్వర్, కిరాణ వర్తక సంఘం ఉపాధ్య క్షులు మంకాల రాజు, ప్రదాన కార్యదర్శి అయిత లింగం, బచ్చు రమేష్, యాంసాని లక్ష్మణ్,పిన్న వీరమల్లయ్య, నాళ్ల లక్ష్మణ్, దిడిగం నర్సింహులు, పెద్ది రమేష్, పెద్ది అంజయ్య, యాంసాని కృష్ణమూర్తి,నీల బాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి అధ్యక్షుడికి ఘన సన్మానం



**చేర్యాల జూన్ 07(జనంసాక్షి) :** తెలంగాణ జలమండలి అధ్యక్షులుగా ఘనవిజయం సాధించిన చేర్యాల మండలంలోని వీరన్నపేట గ్రామానికి చెందిన మొగుళ్ల రాజిరెడ్డిని చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కొండాపురం మధు ఆధ్వర్యంలో ఆదివారం ఖైరతాబాద్ లోని జలమండలి కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన జలమండలి ఎన్నికలలో ఏఐటీయూసీ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ ఐఎన్ టీయూసీ అభ్యర్థి మొగుళ్ల రాజిరెడ్డి ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. మా వీరన్నపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు జలమండలి ఎన్నికల్లో ఘన విజయం సాధించడం గ్రామానికి ఎంతో గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు ఆరేళ్ల హరీ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి కాలనీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**వనపర్తి టౌన్, జూన్ 7 (జనంసాక్షి):** వనపర్తి పట్టణ కేంద్రంలోని గాయత్రీ కాలనీలో కాలనీ అసోసియేషన్ నూతన కమిటీని కాలనీవాసులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు సింధీ కుమార్, గౌరవ అధ్యక్షులుగా గౌడ నాయక్,కోళ్ల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సురేష్, సహాయ కార్యదర్శి నరసింహ నాయక్ కోశాధికారి వెంక టేష్,, సభ్యులు, ప్రభాకర్, యుగేందర్, రాముడు, రమేష్, చెన్నయ్య, బాలు, సత్యం, రాముడు, నరేష్ గౌడ్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా కాలనీలో డ్రైనేజీ సాగు నీటి వీధిలైట్ల సమస్యలపై కొత్త కమిటీతో కాలనీవాసులు చర్చించారు. కాలనీలలో ఉన్నటు వంటి సమస్యను పరిష్కరించేందుకు తమవంతుగా కృషిచేస్తానని ఆయన అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కాలనీ అధ్యక్షులను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## అంత్యక్రియల ఖర్చుకు 30వేలు అందజేత



**మల్దకల్ జూన్ 7(జనంసాక్షి):** పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ మండల కేంద్రంలోని సుధీర్ఘకాలం దాదాపుగా 29 సంవత్సరాల నుండి వాచ్మెన్, కంస్వీపర్‌గా పని చేస్తున్న లక్ష్మీదేవమ్మ ఆదివారం అనారోగ్య కారణంగా మృతి చెందింది. ప్రభుత్వపరంగా అందించవలసిన అంత్యక్రియల ఖర్చు నిమిత్తం ముప్పై వేలరూపాయలు ఆమె కుటుంబ సభ్యులకు వారి స్వగృహం కర్నూల్‌లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సురేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె ఆత్మకు శాంతి కలగాలని అంజలి ఘటించడమైనది. ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు,బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు జి సురేష్ వెంట ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి,జాకీర్ హుస్సేన్,విజయ్ పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి ముదిరాజుల సంఘం తరపున 20,000 ఆర్థికసహాయం



**మహ్మదాబాద్, జూన్ 07 (జనంసాక్షి):** మండలంలోని గాధిర్యాల్ గ్రామానికి చెందిన ఓ యువకుడు గత కొన్ని నెలలుగా, చెట్టుపై నుంచి కిందపడి వెన్నుముక్కలు విరిగి బాధపడుతున్న వ్యక్తి. శనివారం నాడు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక ముదిరాజుల సంఘం సభ్యులు మృతి చెందినవారి అంతక్రియలకు 20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సర్దార్ కేశవులు, పులి అనంతయ్య, జూలపల్లి కేశవులు, గుప అనంతయ్య, ధానమోని కృష్ణయ్య, శ్రీను, హన్మంత్ పాల్గొన్నారు.

## నర్సాపూర్ సిఐగా రంగాకృష్ణ




**నర్సాపూర్, జూన్ 7 (జనంసాక్షి):** నర్సాపూర్ సిఐగా రంగాకృష్ణ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో తూప్రాన్ సిఐగా పనిచేసిన ఆయన గత నెల సిద్ధిపేట కమిషనరేట్ కు బదిలీ కాగా సీఐ చంద్రశేఖర్ రెడ్డి ఉత్తరులతో తిరిగి నర్సాపూర్ సిఐగా నియమితులయ్యారు. ఇక్కడ పనిచేసిన సీఐ జాన్ రెడ్డి సిద్దిపేట కమిషనరేట్ కు బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన నూతన సీఐ రంగ కృష్ణ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పెద్ద శంకరంపేట జూన్ 7 (జనంసాక్షి):** పెద్ద శంకరంపేట పట్టణ సమీపంలోని కట్టమైసమ్మ దేవాలయం ఆవరణలో గురుపాదుగుట్ట వదల కమ్యూనిటీ హాల్లో 1983 - 84 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు.. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు రంగారెడ్డి గారిని పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒకరికొకరు ఆత్మీయంగా మాట్లాడుకొని తమ అనుభవాలను పంచుకున్నారు..

# వైద్యుల నిర్లక్ష్యానికి మరో ప్రాణం హరి..

### - ఆసుపత్రి ఎదుట తల్లిదండ్రుల ఆందోళన



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 7 (జనంసాక్షి):** కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అపెండిక్స్ (కడుపునొప్పి) ఆపరేషన్ వికటించి ఇందు (17 ఏళ్లు) అనే యువతి మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యం వల్లే ఈ ఘోరం జరిగిందని ఆగ్రహిస్తూ శనివారం రాత్రి, ఆదివారం ఉదయం బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆసుపత్రి ఎదుట భారీ ఆందోళనకు దిగారు.



**ఘటన బాధితురాలి పూర్తి వివరాలు:** మృతి చెందిన బాలిక పేరు ఇందు (17). ఈమె జోగులాంబ గద్వాల జిల్లాలోని ఎర్రవల్లి గ్రామ నివాసి.

**ఆసుపత్రిలో చేరిక:** తీవ్రమైన అపెండిక్స్ కడుపునొప్పితో బాధపడుతున్న ఇందును కుటుంబ సభ్యులు శుక్రవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.

**ఆపరేషన్ & మృతి:** వైద్యులు శనివారం మధ్యాహ్నం 2 గంటలకు ఆపరేషన్ కోసం థియేటర్‌కు తీసుకెళ్లారు. సర్జరీ విజయవంతమైందని మొదట చెప్పిన వైద్యులు, ఆ తర్వాత బీపీ పెరుగుతోందనే సాకులతో కాలయాపన చేశారు. చివరకు సాయంత్రం 6 గంటల ప్రాంతంలో బాలిక మృతి చెందినట్లు ప్రకటించారు.

**ఆసుపత్రి సిబ్బందిపై ఆరోపణలు :**

**విషయం దాచే ప్రయత్నం:** బాలిక మరణించిన వెంటనే విషయాన్ని బయటకు పొక్కకుండా ఆసుపత్రి సిబ్బంది జాగ్రత్తపడ్డారు. రాత్రి 8 గంటలకే మృతదేహాన్ని అంబులెన్స్‌లో ఎక్కించి కుటుంబ సభ్యులకు సర్దిచెప్పి ఎర్రవల్లి చౌరస్తాకు పంపించే ప్రయత్నం చేశారు.

**తిరగబడ్డ స్థానికులు:** ఈ వ్యవహారం గమనించిన ఎర్రవల్లి గ్రామస్థులు, యువకులు అంబులెన్స్‌ను అడ్డుకొని, తిరిగి గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి శవాన్ని తరలించారు. ఉద్రిక్తత, డిమాండ్లు రహదారిపై బైఠాయింపు. వైద్యుల నిర్లక్ష్యమే ఇందు ప్రాణాలు తీసిందని ఆరోపిస్తూ శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు ఆసుపత్రి ముందున్న ప్రధాన రహదారిపై బాధితులు ఆందోళన చేపట్టారు. దీనివల్ల అక్కడ వాహనాల రాకపోకలు నిలిచిపోయి తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. రాస్తారోకో నిర్వహిస్తున్న ప్రజాసంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.



**బాధితుల డిమాండ్ :**

నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులను వెంటనే సస్పెండ్ చేయాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్య వైఖరిపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని గద్వాల ప్రజలు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## ప్రజా పాలన - ప్రగతి నివేదిక బస్సు యాత్రకు గద్వాలలో ఘన స్వాగతం



**గద్వాల, జూన్ 7 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్‌పర్సన్, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి నివేదిక బస్సు యాత్ర గద్వాల జిల్లా కేంద్రంలో అట్టహాసంగా సాగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థుల సంక్షేమం కోసం చేపట్టిన చర్యలను ప్రజలకు వివరించే లక్ష్యంతో ఈ యాత్ర నిర్వహించబడిందని,ప్రజా పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో వేగం, సంక్షేమంలో నిబద్ధతతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని నాయకులు పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు సరిత అన్నారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు ఓబీసీ మాజీ చైర్మన్ నల్లారెడ్డి, గద్వాల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గంజిపేట శంకర్, డీసీసీబీ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్. తిరుమలేష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, తాజా మాజీ కౌన్సిలర్లు, వివిధ శాఖల చైర్మన్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్వాడి వ్యాపారులకు వ్యతిరేఖంగా నిరసన



**శివ్వంపేట, జూన్ 7 (జనంసాక్షి):** మండల కేంద్రమైన శివంపేటలో వర్తక వ్యాపార వాణిజ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ చేపట్టి గ్రామపంచాయతీ వద్ద నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన శివంపేటలో కొత్తగా మార్వాడి వ్యాపార దుకాణాలు ఏర్పాటు చేయకూడదంటూ గతంలో తీర్మానం చేసి గ్రామపంచాయతీలో అందించడం జరిగింది. అయినప్పటికీ సదరు మార్వాడి వ్యాపారులు అనుమతులు తీసుకుంటున్నామంటూ కొత్తగా వ్యాపారాలు నెలకొల్పేందుకు ఏర్పాటు చేస్తున్నందుకు స్థానిక వ్యాపారులు నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్రామంలో ఏర్పాటు చేసిన మార్వాడి దుకాణాల ద్వారా స్థానిక వ్యాపారులు ఉపాధి కోల్పోయి రోడ్డుమీదికి వచ్చిన పరిస్థితి నెలపొందన్నారు. సదరు మార్వాడి వ్యాపారులకు కొత్తగా దుకాణాలు ఏర్పాటు చేయకూడదని గతంలో విజ్ఞప్తి చేసినప్పటికీ అవేవీ పట్టించుకోకుండా దుకాణాలు ఏర్పాటు చేసేందుకు ఫర్నిచర్ పనులు చేస్తున్నారని వాపోయారు. మార్వాడి దుకాణాలు ఏర్పాటు చేస్తే రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వర్తక వ్యాపార వాణిజ్య సంఘం అధ్యక్షుడు యాదగిరి గౌడ్ అన్నారు. స్థానిక వ్యాపారుల పొట్టకూడదంటూ మార్వాడి గో బ్యాక్ అంటూ గ్రామంలో నిరసన ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని వివిధ వ్యాపార దుకాణ యజమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం తగదు

**- డాక్టర్ ప్రేమ్‌కుమార్**



**గద్వాల నడిగడ్డ, జూన్ 7 (జనంసాక్షి);** గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యంగా వ్యవహరించి ఒక నిండు ప్రాణం బలితీసుకున్న వ్యవహారం పై సామజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రవల్లి కి చెందిన యువతి కడుపునొప్పితో హాస్పిటల్ లో జాయిన్ ఐతే అపెండిక్స్ ఆపరేషన్ వికటించి యువతి మృతి చెందటన్ని డాక్టర్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరును తప్పుబట్టారు.ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్న యువతి అకస్మాత్తు గా ఎలా మృతి చెందిందని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ , ప్రజా ప్రతినిధిలు స్పందించి తక్షణమే భాదిత కుటుంబాన్నీ ఆదుకోవాలని 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియేశారు.

## ఏఎన్ఎంలు బదిలీలు

**మల్దకల్ జూన్7 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని ఆయా గ్రామాలలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు బదిలీలు అయ్యారు. తాటికుంట నుండి శివజ్యోతి ఉత్తనూర్,పాల్వాయి నుండిమనోహ రమ్మ మన్నాపురంకు, ఎల్కూరు నుండి ఉషనమ్మ మద్దెలబండకు, బిజ్వారం నుండిఅజ్జుబా గద్వాల ఎంసిఎచ్‌కు బదిలీ అయ్యారు. ఐజ నుండి పద్మ పాల్వాయికి, పుష్ప మల్దకల్‌కు, సూర్యకాంతమ్మ గట్టునుండి బిజ్వారంకు బదిలీపై వచ్చారు.

# కంకర పరిచారు.... బీటీ మరిచారు

**- నత్త నడకన బెక్కెం - అమ్మాయిపల్లి బీటీ రోడ్డు పనులు**

**- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు**

**చిన్నంబావి, జూన్ 7 (జనంసాక్షి):** చిన్నంబావి మండల కేంద్రంలోని అమ్మాయి పల్లి – బెక్కెం మధ్య బీటీ రోడ్డు విస్తరణలో భాగంగా కంకర పోసి వదిలేయగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చిన్నంబావి మండలం అమ్మాయి పల్లి – బెక్కెం గ్రామాల మధ్యన బీటి రోడ్డు నిర్మాణానికి గత ఐదు ఏళ్ల క్రితం ప్రారంభించారు. సదరు కాంట్రాక్టర్ కంకర పోసి బీటి వేయకుండా పనులు నిలిపివేశారు. కంకర పరిచి వదిలేయడంతో రోడ్డు అధ్వానంగా మారింది. మెరుగైన రవాణా కోసం 2.37 కోట్లు మంజూరు చేసి 4.10 కిలోమీటర్లు రహదారి పనులు ప్రారంభించారు. నాలుగు సంవత్సరాలు గడిచిన పనులు పూర్తి కావడం లేదు. గ్రామం నుండి నిత్యం వందలాదిమంది వాహనాలతో రోడ్డుపై తిరుగుతుంటారు. ఇకనైనా అధికారులు స్పందించి బీటి పనులు త్వరగా జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. కాగా చేసిన పనులకు నిధులు రాకపోవడంతో సదరు కాంట్రాక్టర్ పనులు నిలిపివేశారని సమాచారం.

**ఇబ్బందులు పడుతున్న వాహనదారులు :**

రోడ్డుపై పరిచిన కంకర, రోబో సాండ్ వల్ల భారీ వాహనాలు వెళుతున్న సమయంలో కంకర రాళ్లు పైకి లేస్తున్నాయి, దుమ్ము దులి వ్యాపించి వెనక వచ్చే ద్విచక్ర వాహనదారులకు రహదారి కనిపించని పరిస్థితి నెలకొంది. దీంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందేమోనని భయం ప్రయాణికులలో వ్యక్తమవుతుంది.



**వెంటనే బీటి రోడ్డు పూర్తి చేయాలి :**

బెక్కెం నుండి అమ్మాయి పల్లి వరకు వెంటనే బీటి రోడ్డును వేయాలి. రోడ్డుపై పరిచిన కంకరతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాం. ద్విచక్ర వాహనాలు నడప లేకపోతున్నాము. కార్లు ట్రాక్టర్లు వంటివి వెళుతున్నప్పుడు కంకర రాళ్లు ఎగిరి పడుతున్నాయి. ప్రజల అవసరాలను గుర్తించి బీటీ రోడ్డును వెంటనే పూర్తి చేయాలి.

**రోడ్డు పనుల పూర్తికి చర్యలు తీసుకుంటాం : జింకల రాజు యాదవ్**



బెక్కెం నుండి అమ్మాయి పల్లి వరకు కంకర వేసి అసంపూర్తిగా ఉన్న రోడ్డును బీటికి సంబంధించిన మెటీరియల్ కొరత వల్ల కొంత ఇబ్బంది ఏర్పడిందని కాంట్రాక్టర్‌తో మాట్లాడి ఒక్క నెలలో పూర్తి చేస్తామని అన్నారు.



**కంకర రోడ్డుపై ఇబ్బంది పడుతు వెళుతున్న అంబులెన్స్**

## అనారోగ్యంతో స్నేహితుడు కన్నుమూత

**- కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేసిన పదవ తరగతి మిత్రులు**



**శ్రీరంగాపూర్, జూన్ 7 (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన తోట సంపత్ కుమార్ సన్నాఫ్ తోట గట్టయ్య గారి కుమారుడు ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు. తమ తోటిమిత్రులు మరణ వార్త తెలుసు కొని శ్రీరంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008-09 విద్యా సంవత్సరానికి 10వ తరగతి బ్యాచ్ మిత్రులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఈ కష్ట సమయంలో మరణించే కుటుంబానికి మన వంతు బాధ్యత అండగా నిలవాలని నిర్ణయించుకున్న క్లాస్మెంట్ అందరు కలిసి? 31,500 రూపాయలు ఆర్థిక సాయం సేకరించి ఈ మొత్తాన్ని ఇవాళ సంపత్ కుమార్ కుటుంబ సభ్యులకు అందజేశారు. వారిలో ధైర్యాన్ని నింపి మీ కుటుంబానికి మేము అండగా ఉంటామని ఆ కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇచ్చారు.

## పంచాయతీ కార్మికుల ఆందోళన

**- పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారంకై దశల వారి ఆందోళనకు సిద్ధం కావాలి**



**గుండుమాల్ జూన్ 7 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 12వేల గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న 60 వేల మంది కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం, తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ గుండుమాల్ మండల జనరల్ బాడీ సమావేశానికి అధ్యక్షత వహించిన గ్రామ పంచాయతీ జిల్లా ఉపాధ్యక్షుడు జే రాములు ముఖ్యవక్తలుగా తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ అనుబంధం జిల్లా అధ్యక్షులు ఎదిరింటి నర్సిములు అఖిలభారత రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండ నర్సింహులు. అనంతరం గుండుమాల్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు పరిషమోని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కోమ్మూర్ నరేష్ కార్యదర్శి ఇబ్రయిమ్ కోశాధికారిగా జొన్నాల శివకుమార్ ఎన్నుకోవడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇది సరికాదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు గ్రామపంచాయతీ కార్మికులకు ఎందుకు ఇవ్వటం లేదని అన్నారు. ప్రభుత్వాల ఈ నిర్లక్ష్యాన్ని పంచాయతీ కార్మికులతో పాటు ఇతర రంగాల కార్మికులు కూడా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేపీ జిల్లా నాయకులు ఎడ్ల సురేష్, మొగులప్ప, చంద్రయ్య, మాసప్ప, జంగయ్య, వెంకటయ్య, బాలప్ప, తదితరులు పాల్గొన్నారు .

## వేసవి శిక్షణ తరగతుల ముగింపు వేడుకల్లో పాల్గొన్న యువ హీరో

**- గురువుకు పాదాభివందనం చేసిన బిగ్‌బాస్ ఫేమ్ రాము రాథోడ్**

**- సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించిన చిన్నారులు**

**- శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం**



**నాగర్ కర్నూల్, జూన్ 7 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్‌లో సాయి లహరి ఆర్ట్స్ అకాడమీ, కూచిపూడి భరతనాట్య కళాక్షేత్రం, రుద్ర డేర్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి కాలపు సాంస్కృతిక శిక్షణ తరగతుల ముగింపు ఉత్సవాలు ఘనంగా జరిగాయని ప్రముఖ నృత్య కళాకారుడు పోలోజి సత్యం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువ హీరో, బిగ్‌బాస్ ఫేమ్ రాము రాథోడ్ హాజరయ్యారు. వేసవి శిబిరంలో శిక్షణ పొందిన విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు రాము రాథోడ్ చేతుల మీదుగా ట్రైనింగ్ సర్టిఫికెట్లు మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా రాము రాథోడ్ మాట్లాడుతూ, తాను ఒకప్పుడు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో పోలోజు సత్యం అకాడమీలోనే శిక్షణ పొందానని, నేడు ఈ స్థాయికి చేరుకోవడంలో తన గురువు పోలోజి సత్యం చేసిన కృషి ఎంతో కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళా గురువు పోలోజి సత్యంను రాము రాథోడ్, విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. అలాగే తన గురువుకు పాదాభివందనం చేసి గురుభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి భరతనాట్యం నృత్య కళాకారిణి సాయి లహరి, కొత్త బాలాజీ ప్రముఖ కళాకారులు పద్మాలయ ఆచార్య, ముక్తావళి, మురళీధర్, సత్యంతో పాటు డాన్స్ మాస్టర్‌లు వెంకీ, వినయ్ పల్లవి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రుతి, పెద్ద సంఖ్యలో సాంస్కృతిక కళాకారులు, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కప్పుకొట్టిన అంబేద్కర్ యువజనసంఘం

**- ఫైనల్లో సత్తా చాటిన గాధిర్యాల్ యువకులు..**

**మహమ్మదాబాద్,జూన్ 07 (జనంసాక్షి):** గండేడ్ మండలం మన్సూర్‌పల్లి గ్రామంలో గత15 రోజులుగా నిర్వహించిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌లో గాధిర్యాల్ గ్రామానికి చెందిన,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యువజన సంఘం జట్టు విజేతగా నిలిచి కప్పును సొంతం చేసుకుంది.ఆదివారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌లో కావడంతో. సర్పంచ్, నాగేంద్రమ్మ సూర్య ప్రకాష్,గండీడ్ మండల బిజెపి పార్టీ,అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి,ట్రాస్ వేసి.ఇరువురి జట్లకు స్వాగతం పలికారు. ఈ మ్యాచ్లో అద్భుత ఆటతీరుతో ప్రత్యర్థిని ఓడించి మొదటి బహుమతి రూ.15 వేల నగదును అందుకుంది. టోర్నమెంట్‌లో రన్నరప్‌గా గాధిర్యాల్ గ్రామానికే చెందిన బీసీ ఏ టీమ్ నిలిచి రూ.10వేల బహుమతిని గెలుచుకుంది.కొమ్మేరి హన్మయ్య, బిచ్చయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈపోటీల్లో 40,కి పైగా జట్లు పాల్గొన్నాయి.

వ్యక్తిగత విభాగంలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సంతోష్ అందుకోగా,మ్యాన్ ఆఫ్ ది సిరీస్ పురస్కారం ప్రభుకు దక్కింది.

ఈసందర్భంగా,గ్రామ సర్పంచ్ నాగేంద్రమ్మ,సూర్యప్రకాశ్ మాట్లాడుతూ..యువత క్రీడల్లోనే కాకుండా విద్య,ఉపాధి,సామాజిక సేవా రంగాల్లోనూ రాణించాలని సూచించారు.



**రెండవసారి కప్పు కాలనీకి సంతోషకరం..**

గాధిర్యాల్ గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జి చంద్రయ్య మాట్లాడుతూ.గత15 సంవత్సరాల క్రితం సీనియర్ క్రికెట్ టీం కప్పు సాధించింది,రెండవసారి జూనియర్ క్రికెట్ టీం.టోర్నమెంట్ కప్పు సాధించడం సంతోషకరమైన విషయం. విజేతలు,రన్నరప్ జట్ల క్రీడాస్ఫూర్తిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి,గ్రామ సర్పంచ్,నాగేంద్రమ్మ సూర్య ప్రకాష్,ఉప సర్పంచ్,సత్యమ్మ చెన్నయ్య,ఏదుల శంకరయ్య, బాలయ్య,కేశవులు,రఘు,వార్డు సభ్యులు,మరియు క్రికెట్ ఇరువురి జట్లు సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థిని మృతిపై విచారణ కమిటీ నియమించిన కలెక్టర్

గద్వాల నడిగడ్డ, జూన్ 7 (జనంసాక్షి): గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం మృతి చెందిన విద్యార్థిని ఘటనపై స్వతంత్ర విచారణ కమిటీని నియమించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎర్రవల్లి మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని ఇందు (17) కడుపునొప్పితో బాధపడుతూ ఉండడంతో కుటుంబ సభ్యులు శుక్రవారం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడి వైద్యులు ఆమెను పరీక్షించి అపెండిసైటిస్ గా పేర్కొంటూ శనివారం ఆపరేషన్ చేసేందుకు గదిలోకి తీసుకెళ్లగా డాక్టర్ల నిర్లక్ష్యంతోనే మృతి చెందిందని ఆరోపిస్తూ ఇందు కుటుంబ సభ్యులు ఆందోళనలు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో నిజానిజాలు తెలుసుకునేందుకు కలెక్టర్ ఆరుగురు సభ్యులతో కూడిన స్వతంత్ర విచారణ కమిటీని నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. మృతురాలికి సంబంధించిన కేసు షీట్, ట్రీట్మెంట్ నోట్స్, లేబొరేటరీ రిపోర్ట్స్, తదితర పరిశీలించి సమగ్రంగా విచారణ చేయాల్సిందిగా కలెక్టర్ సభ్యులను ఆదేశించారు. ఆసుపత్రి పర్యవేక్షకులు, సంబంధిత వైద్యాధికారులు విచారణకు పూర్తి సహకారం కమిటీ సభ్యులకు అందించాలన్నారు. కమిటీ సభ్యులకు సహకరించకుంటే సంబంధిత అధికారులపై నిబంధనల ప్రకారం తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిటీ విచారణ అనంతరం వచ్చిన నివేదిక



ఆధారంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# ధ్వంసమైన రోడ్లను తక్షణమే బాగు చేయాలి

- జిల్లాలో అధ్వానంగా మారిన ఆర్ అండ్ బి రహదారులు
- గుంతల మయంగా మారిన వనపర్తి పెబ్బేరు బీటీ రోడ్డు
- నరకయాతన అనుభవిస్తున్న ప్రయాణికులు
- ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులకు కనిపించడం లేదా?
- బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్



వనపర్తి బ్యూరో జూన్ 7 (జనంసాక్షి): జిల్లాలో ధ్వంసమైన ఆర్ అండ్ బి రోడ్లను తక్షణమే బాగు చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆదివారం వనపర్తి-పెబ్బేరు రోడ్డును బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం రాచాల మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 600 కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బి రహదారులు ఉన్నాయని, అందులో 200 కిలోమీటర్ల మేర రోడ్లు గుంతల మయంగా ఉన్నాయన్నారు.వనపర్తి నుంచి పెబ్బేరు వరకు 20 కిలోమీటర్ల మేర ఉన్న రోడ్డులో తొమ్మిది కిలోమీటర్లకు పైగా అధ్వాన్నంగా మారి ప్రయాణికులకు నరకయాతన కలిగిస్తుందని తెలిపారు.ప్రతినిత్యం అభివృద్ధి పేరుతో జపం చేస్తున్న జిల్లా అధికారులకు, ప్రజాప్రతినిధులకు వనపర్తి-పెబ్బేరు రోడ్డు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.అనారోగ్య సమస్యలతో పెబ్బేరు నుంచి వనపర్తికి వచ్చే ప్రయాణికులు గతుకుల, గుంతల మయంగా మారిన రోడ్డు వల్ల మార్గమధ్యలోనే అనంత లోకాలకు వెళ్లే విధంగా రహదారి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే విషయంపై ఆర్ అండ్ బి అధికారులను సంప్రదించగా రోడ్డు మరమ్మత్తులకు శాంక్షన్ కాలేదని బదులివ్వడం ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు.నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినట్లుగా ఇటీవలే ప్రజా ప్రతినిధులు వెల్లడించినట్లు ఆయన గుర్తు చేశారు. మరి వనపర్తి-పెబ్బేరు బీటీ రోడ్డు అభివృద్ధిలో భాగం కాదా? అని, ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి పెబ్బేరు వనపర్తి రోడ్డుతో పాటు జిల్లాలో ధ్వంసమైన ఆర్ అండ్ బి రోడ్లను బాగు చేయాలని, లేదంటే బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలి

- ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య



నారాయణపేట జూన్ 7(జనంసాక్షి): ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా నారాయణపేట జిల్లా ట్రాఫిక్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనదారులు, ఆటో డ్రైవర్లు, సాధారణ ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య మాట్లాడుతూ వాహనదా రులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీటు బెల్ట్ ధరించాలని తెలిపారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్నాయని పేర్కొన్నారు. ఆటో రిక్షాలలో అనుమతించిన సంఖ్య కంటే ఎక్కువ మంది ప్రయాణికుల ను ఎక్కించకూడదని హెచ్చ రించారు. ముఖ్యంగా ప్రస్తుత వర్షాకాలంలో అధిక సంఖ్య లో ప్రయాణికులను ఎక్కిం చడం వల్ల వాహన సమతు ల్యత దెబ్బతిని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఆటో డ్రైవర్లు రవాణా నిబం ధనలను కచ్చితంగా పాటించాలనిసూచించారు. వర్షాకాలంలో ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్ల కింద నిలబడటం లేదా ఆశ్రయం పొందడం ప్రమాదకరమని తెలిపారు. పిడుగుపాటుకు గురయ్యే అవకాశం ఉన్నందున వర్షం పడుతున్న సమయంలో చెట్ల కింద నిలబడకుండా సురక్షితమైన ప్రదేశాల్లో ఉండాలని సూచిం చారు. అలాగే విద్యుత్ తీగలు, కరెంట్ స్తంభాలు లేదా తెగిపోయిన విద్యుత్ వైర్ల సమీపంలో ఉండరాదని హెచ్చరించారు. వర్షాల కారణంగా విద్యుత్ ప్రమా దాలు సంభవించే అవకాశం ఉన్నందున అనుమానాస్పద పరిస్థితులు కనిపిస్తే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు లేదా పోలీసులకు సమాచా రం అందించాలని తెలిపారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో వాహనాలను నెమ్మదిగా నడపాలని, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డు భద్రతా సూచికలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబం ధనలు పాటించి, వర్షాకా లంలో అప్రమత్తంగా వ్యవహరిస్తే ప్రమాదాలను నివా రించవచ్చని ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య తెలిపారు.

## జడ్చర్ల జట్టు ఘన విజయం..



పెబ్బేరు, జూన్ 7 (జనంసాక్షి): మహబూబ్‌నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్-14 అంతర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా వనపర్తి జిల్లా, జడ్చర్ల జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి హాజరై టాస్ వేశారు.
టాస్ గెలిచిన వనపర్తి జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుని 29.4 ఓవర్లలో 101 పరుగులకు ఆలౌట్ అయింది. వనపర్తి బ్యాటర్లలో సూరజ్ 48 బంతుల్లో 28 పరుగులు, పవన్ రెడ్డి 32 బంతుల్లో 13 పరుగులు చేశారు.
జడ్చర్ల బౌలర్ భాను తేజ్ అద్భుతంగా బౌలింగ్ చేసి 5 ఓవర్లలో కేవలం 12 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన జడ్చర్ల జట్టు 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు జడ్చర్ల జట్టు ఆటగాడికి దక్కింది.

## వ్యక్తిపై కేసు నమోదు




వీపనగండ్ల, జూన్8 (జనంసాక్షి): వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన గట్టు రమణమ్మ భర్త రాజయ్య, గట్టు వీరయ్య తండ్రి సుంకులయ్య వృత్తి వ్యవసాయం చేసుకుంటున్నట్లు స్థానిక ఎస్సై తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం వీరిద్దరికి వ్యవసాయం చేసుకోవడానికి ఇద్దరి ఒప్పందం ప్రకారం ఒకే బావి నుండి పొలాలకు సాగునీరు చేసుకునేవారని తెలిపారు. గురువారం రోజు బావి దగ్గర కరెంటు తీగలు తన బావ అయిన గట్టు వీరయ్య కరెంటు తీగలను తెంచినాడని దూషిస్తుండగా వీరయ్య మహిళను తిరిగి దూషిస్తూ తనను కొట్టినట్లుగా ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదు చేశామని స్థానిక ఎస్సై జె.నరేష్ కుమార్ తెలిపారు.

## జూన్ 20న జాతీయ లోక్ అదాలత్

- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు



గద్వాల నడిగడ్డ,జూన్ 7 (జనంసాక్షి); జిల్లా ప్రజలకు సత్వర, సులభ, తక్కువ ఖర్చుతో కూడిన న్యాయ పరిష్కారం అందించేందుకు జూన్ 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. లోక్ అదాలత్ ద్వారా పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల కేసులు, ట్రాఫిక్ చలానాలు, రాజీకి అవకాశం ఉన్న క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, సివిల్ వివాదాలు తదితర అంశాలను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు.
దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియ నుంచి ఉపశమనం పొందడంతో పాటు సమయం, ధనం ఆదా అవుతాయని పేర్కొన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న వివాదాలను సామరస్యపూర్వకంగా ముగించేందుకు లోక్ అదాలత్ ఉత్తమ వేదికగా నిలుస్తుందని అన్నారు. ప్రజలు తమ కేసులకు సంబంధించిన వివరాలను సంబంధిత కోర్టులు, న్యాయవాదులు లేదా పోలీసు అధికారులను సంప్రదించి లోక్ అదాలత్‌లో పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని పరస్పర అవగాహనతో తమ వివాదాలను ముగించుకోవాలని ఎస్పీ కోరారు.

## ఇష్టారాజ్యంగా బెల్ట్ షాపులకు సరఫరా పట్టించుకోని ఎక్సైజ్ శాఖ



రాజాపూర్, జూన్7(జనంసాక్షి): జడ్చర్ల నియోజకవర్గంలో మద్యం దుకాణాలు ఇష్టారాజ్యంగా బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాజాపూర్ మండల కేంద్రంలో మైనర్ బాలలకు సైతం మద్యం విక్రయించిన పట్టించుకోని ఎక్సైజ్ శాఖ. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఎన్నికల సమయంలో బెల్ట్ షాపులు లేకుండా చేస్తా అని వాగ్దానం చేసినా ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యంతో ప్రతీ గ్రామంలో ఒక వైన్ షాప్ లో ఉండే అంత మద్యం ఉండటం చూస్తే, జడ్చర్ల నియోజకవర్గంలో ఎక్సైజ్‌శాఖ ఉందా అని అనుమానం వ్యక్తం అవుతుంది. జడ్చర్ల నియోజక వర్గంలో ఎక్సైజ్ శాఖ, రాజకీయ నాయకులు మాట నిలబెట్టుకోకున్నా నావాబ్ పేట మండలం లో ఎన్మన్ గండ్ల గ్రామంలో బెల్టు దుకాణాలు బంద్ చేయడం హర్షించదగ్గ విషయం అని నియోజకవర్గ గ్రామాల ప్రజలు అంటున్నారు.